

సత్యం గబగబా బయల్దేరి వెళ్లాడు.

బీచిలో సాయంకాలపు చల్లగాలిని అనుభవిస్తూ, ప్రియసఖితో కలిసివెళ్తున్న ఒక శిరీష కుసుమ కోమలిని, చంద్రవదనని, సన్నని నడుముగా, కలువల్లాంటి కన్నులు—తుమ్మెదరెక్కలాంటి కురులూ గలిగి, నైలాన్‌సారీ, లిప్‌స్టిక్ పెదిమలూ, స్నో పౌడర్లతో వెలుగుతున్న ముఖకాంతి గలిగిన మోడరన్ ప్రణయ ప్రబంధసుందరిని, వెనక్కాలే వెళ్ళి సత్యం, "ఏమండీ!" అని పిల్చాడు

ఎవరీపురుగు! ఏమిటీ చెత్త! ఎక్కడిదీ దుమ్ము? అన్నట్టు చూసింది ఆ అమ్మాయి ఇతనికేసి.

ఆ చూపుకు సత్యం రక్తం గడ్డకట్టేసింది. నోట మాటరాలేదు. అయినా తను తలపెట్టింది మిత్రకార్యం కాబట్టి, తెగించి, నడుంబిగించి, గొంతుచించి, అడగదల్చుకుని చివరకు మెల్లిగా, "మీ రెవరో కాస్త—అంటే—ఎక్కువక్కరలేదు. కొంచెం చెబుతారా?" అని అన్నాడు, బతిమాల్తున్న ధోరణిలో.

వాయికకు కోపం వచ్చింది. "యూ నెక్‌లెస్ ఫెలో" అని కంపితాధరంతో అంటూ ప్రియసఖివేపు చూసింది "స్టుపిడ్!" అంది ప్రియసఖి

"హాఁ!" అనుకున్నాడు సత్యం గిరుక్కున వెనక్కి తిరిగాడు మిత్రబృందంవున్నచోటుకు వెళ్ళాడు అక్కడ ఎవరూలేరు తెల్లబోయి ఇటూ అటూ చూశాడు సత్యానికి దూరంగా రోడ్డుమీదవున్న కాఫీహోటలు బోర్డు కన్పించింది. వరిగెత్తివెళ్ళి హోటలులోపల కలియజూశాడు. అంతా అక్కడ వున్నారు

సత్యాన్ని చూడగానే, "ఏమయిందిరా?" అని ప్రశ్నించారంతా కలిసి సత్యం టేబిలువేపు చూశాడు ఒకొక్కడిముందూ రెండేసి గులాబిజాంప్లేట్లూ, ఒక మసాలా దోసె ప్లేటూ కన్పించింది తనూ ఒక కుర్చీలో కూలబడి, "ఏమిట్రా ఇవి?" అన్నాడు

"అహ్హ! ఏంలేదురా. మన రవిగాడికి ఇందాక దిష్టి తగిలిందికదురా. అది పోవడానికీ, తరువాత మనం వాడికి తగిన సలహా ఇవ్వడానికీ. ఏయ్! సర్వర్. ఆయనకూడా ఇవి పట్రా!" అని ఆర్డరిచ్చాడు సూర్యం

రవి ఒక చేతితో చెమ్చాతో గులాబ్‌జాంముక్క పైకెత్తుతూ, రెండోచేత్తో సత్యాన్ని తనవైపుకు తిప్పుకొని "ఏమయిందో చెప్పరా?" అన్నాడు. అని గులాబ్‌జాం ముక్క నోట్లో వేసుకున్నాడు. సత్యం నోరూరింది. రవి దగ్గరున్న రెండోప్లేటు లాక్కొని గబగబా తినేశాడు. కాసిని మంచినీళ్ళు త్రాగి, "ఏంలేదురా. ఆ అమ్మాయి చాలా పెంకిదానిలా కన్పిస్తోంది. జవాబేనా ఇవ్వకుండా వెళ్ళిపోయింది" అన్నాడు

రవి తెల్లబోయాడు మిత్రులంతా చాలా విచారించారు. "సూర్యం! నేను చెప్పలేదురా! అసలా తల పోయే కనిపిస్తోంది ఒట్టి పెంకిఘటం. మహ గర్విష్టి మగాడంటే లెక్కేలేదు" అన్నాడు కాఫీ చప్పరిస్తూ.

"మనవాడిమీద మత్తుమందు చల్లేసిందిరా!" అన్నాడు రహమాన్

"మనం ఇలా వూరుకుంటే లాభంలేదు మన వాడు, మనకోసం వెనుదీయకుండా ఎంత డబ్బైనా ఖర్చుపెట్టుతున్న మన మిత్రుడు రవి, ప్రేమలో పడ్డాడు వెంటనే మనం ఆ అమ్మాయి గురించి వివరాలన్నీ కనుక్కొని, మనవాడి మనోవ్యాధి పోగొట్టాలి. సోదరులారా. . . "

"ఒరేయ్! గిరీ, ఇది ప్లాట్‌ఫారమ్ కాదు కాఫీ హోటలు. కాస్త ఐస్‌క్రీమ్ తిని చల్లబడు. రవీ! మనం వెంటనే రూముకి వెళ్ళి ముందు జరగవలసిన కార్యక్రమం నిర్ణయించాలి రహమాన్! నువ్వు ఎలాగైనా ఆ అమ్మాయి ఫోటో సంపాదించు" అన్నాడు సూర్యం

"ఎల్లాగరా ?" అన్నాడు రహమాన్ వెర్రి మొఖంవేసి

"స్టూడియోలన్నీ గాలించరా. ఫోటోగ్రాఫర్లంతా నీ స్నేహితులే కదరా!"

"రైట్. అయితే ఇప్పుడేవెళ్ళి, రాత్రి పదిలోపల రూముకి ఫోటో తెస్తాను"

రవి కొంతం ప్రాణస్నేహితులతో కాఫీ హోటలు బయటకు వచ్చాడు. రవి, సత్యం, సూర్యం, గిరీ, రహమాన్ నలుగురూ ప్రాణ స్నేహితులు విశాఖపట్టణంలో చదువు పూర్తిచేసి ఉద్యోగాలవేటలో కాలం గడుపుతున్న బ్రహ్మచారులు గిరీ, రహమాన్ లా పాసయి అప్రెంటిస్ లుగా పని చేస్తున్నారు. సత్యం, సూర్యం, ఎమ్. ఎం ఎస్‌సీ. పాసయ్యారు. వీరి నలుగురిది విశాఖపట్నమే. రవి బి. కామ్ మూడోసారి తప్పాడు. అతనిది అనకాపల్లి. వాళ్ళనాన్న పెద్ద వ్యాపారస్తుడు.

ఈ అయిదుగురికి ఎలా కలిసిందో స్నేహం చెప్పలేము కాని, ఒకరంటే ఒకరికి గాఢమైన అభిమానం, ఇరవైనాలుగుగంటలూ రవి రూములోనే వుంటారు రవి తండ్రికి ఒక్కడే కొడుకవటం మూలానా, పెట్లో లక్షలకొద్దీ ధనం మూలుగు తూండడంవల్లా, తెగ ఖర్చుపెట్టేవాడు మిత్ర బృందం ఖర్చులన్నీ అతనివే

హోటలు బయటికి రాగానే రవి "ఒరేయ్! సూర్యం. ఇంక లాభంలేదురా! ఎలాగైనా ఆ అమ్మాయి ఎవరో తెలుసుకోనిదే, నాకు తిండి సహించదు.

ఉపాధ్యాయుడు:-అరేయి గోపీ! కంపస్ బాక్సులోని విభాగిని ఉపయోగమేమిటిరా?

విద్యార్థి:-మన స్కూలులో బెంచీలకున్న నల్లులను చంపటానికి ఉపయోగిస్తుంది.

ద్వార అరుణచంద్ర కళ (పెద్దాపురం)

నిద్రపట్టదు. ఏదైనా మార్గం చూడాలిరా" అన్నాడు నీరసంగా

"ముందర రూముకి పదరా. తరవాత ఆలోచిద్దాం" అన్నాడు సూర్యం, తనమీద ఆనుకున్న రవిని వోదారుస్తూ.

"రూముకుకూడా వెళ్ళబుద్ధవడంలేదురా!"

"అయితే నడిరోడ్డుమీద కూచొని "అమ్మా, నాకా అమ్మాయి కావాలీ—ఇ—ఇ—ఈ" అని ఏడు"

"నువ్వే, అలా అంటే ఎలారా?"

"అందుకే ముందర రూముకి దారితీయించు."

"ఒరేయ్! ఆగండి" అన్నాడు గిరి అంతా ఆగారు. "మనం సినిమాకెళ్తే, మన థియేటరులో కొత్త పిక్చరు అదృష్టం కలిసివస్తే. . . ."

"రైట్. నాకు తెలిసిపోయింది నీ అయిడియా. అద్భుతంగావుంది పదండి పిక్చరుకుపోదాం" అన్నాడు సత్యం

రవితోసహా అంతా ఈ సూచనను ఆమోదించారు. వెంటనే సైకిలురిక్షాలలోవెళ్ళి సరస్వతీ థియేటరుకు వచ్చారు. అప్పటికే సినిమా ప్రారంభమయి పావుగంటయింది. చీకటిలో బ్యాటరీలైటువేస్తూ, గేటుకీపరు సీటు చూపిస్తూంటే రిజర్వుడు క్లాసులో అంతా కూచున్నారు

రవి కుడివైపున చివరలో ఇద్దరు ఆడవాళ్ళు మెల్లిగా చిత్రంగురించి ఏదో అనుకోడం విని, అటు వేపు చీకట్లోనే చూశాడు. ఇద్దరమ్మాయిలు అస్పష్ట రూపురేఖలతో కన్పించారు. తన ఎడంవేపు మిత్ర బృందం వున్నారు తన పక్కనున్న అమ్మాయిని ఎక్కడో చూసినట్లు వుంది. ఆమె అవతలివైపు ముఖంతిప్పవుండడంవల్ల సరిగా రవికి కన్పించలేదు.

రవికి సినిమాలంటే విపరీతమైన పిచ్చి. తనొక పెద్ద దర్శకుడిని కావాలని, హీరోవేషాలు వెయ్యాలని ఆదర్శం పెట్టుకున్నాడు. మిత్రబృందంఅంతా అదే ఆదర్శంతో ఉన్నారు. రహమాన్ కేమరామాన్ కాదల్చుకున్నాడు 'స్క్రిప్టు' గిరి రాయదల్చుకున్నాడు. మ్యూజిక్ సత్యం తీసుకోగల సమర్థుడూ, కృషి కూడా చేస్తున్నాడు. సూర్యం ప్రొడ్యూసరూ, మేకప్‌మాన్, అసిస్టెంట్ డైరక్టరూ వగైరా అన్నీమా. ఇహ పిక్చ యున్ బి యున్. (మిత్రబృందమ్) ప్రొడక్షన్సుకు కేపిటలొక్కటే లోటు. రవి చేతిలోకి ఇనప్పెట్టె తాళంచేతులు రాగానే, అది కూడా తీరి పోతుందని రవి వాళ్ళకు హామీ యిచ్చాడు.

కాబోయే హీరో అయిన రవి, తెరమీద హీరో, హీరోయిన్‌తో పాడుతున్న డ్యూయెట్టు విని "ఓ ప్రియసఖీ!" అనుకొని విచారసాగరంలో మునిగి పోయాడు. రవి బాధ చూడలేక, సినీదేముడు, పిక్చరు ఆకాశరణంగా లైట్లు వెలిగింపించాడు. విశ్రాంతి సమయం అయినందున రవి మిత్రబృందంకేసి చూశాడు. మిత్రబృందం రవికేసి చూశారు. వాళ్ళ మొహాల్లో లైట్లు వెలిగాయి. చిన్న కలకలం బయలుదేరింది. ఎందుకో రవికి బోధపడలేదు "రవీ, బెస్ట్ ఆఫ్ లక్!" అని ఒకరూ, "త్రీ చీర్స్ టు రవి!" అని ఇంకొకరూ అంటున్నారు.

సూర్యం, డ్రింకులమ్మే కుర్రాడికి అరడజను కూల్ డ్రింక్సు తెమ్మని, రవిని "అటువైపు చూడరా" అని మెల్లిగా గిల్లాడు రవి కుడివేపు తిరిగాడు తన ప్రక్కన సాక్షాత్తూ తను సాయంకాలం చూసిన అమ్మాయి—తను ఇంతసేపూ, విరహం, ఏ హీరోయిన్‌కోసం అనుభవించాడో ఆ నాయిక, కూచొని వుంది. రవివేపు ఒకసారిచూసి మొహం తిప్పుకుంది.

రవి హృదయం పొంగిపోయింది ఆనందం ఎక్కువైపోయి నీరసం వచ్చింది ఏంచెయ్యాలో తెలియక సూర్యం వేపు చూశాడు సూర్యం "పలకరించరా" అన్నాడు మెల్లిగా రవి అంతకన్నా మెల్లిగా "ఏమనిరా?" అని అడిగాడు డ్రింక్సు తీసుకొని కుర్రవాడొచ్చాడు సూర్యం మెల్లిగా రవి చెవిలో "డ్రింక్సు తీసుకోమని అడగరా" అన్నాడు.

"ఏమండీ! ప్లీజ్, ఈ డ్రింక్సు తీసుకోండి"

"అరె! వద్దండి అక్కర్లేదు" అంటూ రవివేపు ఒక చక్కనిచూపు విసిరింది నాయిక

"పరవాలేదు తీసుకోండి"

నాయిక, ప్రియసఖివేపు చూసింది. సినీదేముడి దయవల్ల ప్రియసఖికి దాహం వేసింది. "తీసుకో పాపం, ఆయన మనకోసం చాలా శ్రమపడ్డారు" అంది నాయిక డ్రింకు తీసుకుంది. ప్రియసఖి కూడా తీసుకొంది. లైట్లు ఆరిపోయాయి ఆట ప్రారంభమైంది.

(55-వ పేజీ చూడండి)

# బుచ్చమ్మరహస్యం

(9-వ పేజీ తరువాయి)

సూర్యం, రవి చెయ్యి నొక్కాడు. రవి చీకట్లో ఆ అమ్మాయివేపేచూస్తూ, గమనించలా. సూర్యం రవిని గట్టిగా గిల్లాడు. రవి, "ఏమిట్రా?" అని సూర్యాన్నడిగాడు. "మాటలు కలిపెయ్. ఎవరో, ఏమిటో విషయం లాగెయ్" అన్నాడు. రవి తలూపాడు.

పానీయాలు పుచ్చుకుని "థాంక్స్" అన్నారు యువతులిద్దరూ.

రవి మెల్లిగా "నో మెన్షన్" అన్నాడు. నాయిక సినిమా చూడ్డంలోనూ, రవి చీకట్లో నాయిక సౌందర్యాన్ని చూడడంలోనూ నిమగ్నులైపోయారు. మధ్య మధ్య నాయిక రెండు మూడు సార్లు రవి వేపు చూసింది. రవికి ఏవో మాటలు మాట్లాడదా మనిపించింది. ఏం మాట్లాడాలో తెలియక తికమక పడ్డాడు. సినిమా అయిపోవచ్చింది. నాయిక మరోసారి రవివేపు చూసింది. రవి ఆమెవేపు దీనంగా చూశాడు. నాయిక—ప్రియసఖివేపు తిరిగి "రేపు ఇంగ్లీసు సిక్సరు మాటినీకి తప్పకుండా వెళ్దాము" అంది. రవి వినేట్టుగా.

సిక్సరు అంత తొందరగా ముగిసిపోతుందని రవి అనుకోలేదు. ఆఖరి రీలు అయిపోవడం, తన మనో నాయిక తనవేపు ప్రేమభరితచూపులు చూస్తూ వెళ్ళిపోవడం, తను మిత్రబృందంతో బయటికి రావడం, రవికి తెలియకుండానే జరిగాయి. నాయిక కారెక్కివెళ్ళిపోవడం కూడా చూశాడు. సూర్యం "ఏం బ్రదర్! ఇంక మమ్మల్ని మరిచిపోతావేమిటి?" అని వీపుతట్టాక, రవికి మెదడులో రక్తసంచలనం కలిగింది.

"ఒరేయ్! సూర్యం. నీ మేలు మర్చిపోలేమురా!" అన్నాడు రవి.

"అదేమిట్రా! అసలు 'సినిమా అయిడియా' ఇచ్చింది నేను" అన్నాడు గిరి.

"గిరీ! ఈ జన్మలో నీ ఋణం తీర్చుకోలేమురా."

"సరేలే. ఇంతకీ ఏమైనా 'ప్రోగ్రెస్' వుందా?" అనడిగాడు సత్యం. నలుగురు ఫ్రెండ్సూ నడుస్తూ మాట్లాడుకోసాగారు.

"ఏమీలేదురా. నా కసలు ఏం మాట్లాడాలో తోచలేదురా" అన్నాడు రవి.

"చంపేశావురా. ఇంత శ్రమా బూడిదపోసిన పన్నీరైపోయింది" అన్నాడు గిరి.

"అసలా అమ్మాయి పేరేమిటో, ఎవరి తాలూకో తెలుసుకోలేకపోయావా?"

"లేదురా సూర్యం. నాకు ఆ విషయాలు తోచనే లేదు."

"పోనీ ఆ అమ్మాయి నీతో ఏమన్నా మాట్లాడలేదూ."

"లేదుకాని, తన స్నేహితురాలితో 'రేపు ఇంగ్లీసు సిక్సరు మాటినీకి తప్పకుండా వెళ్దాము' అందిరా"

"వెరీగుడ్" "కంగ్రాట్సు" అంటూ మిత్రులు రవికి 'షేక్‌హాండ్' ఇవ్వటం మొదలెట్టారు. "నేను ముందే అనుకున్నాను. ఆ అమ్మాయి చాలా తెలివైనదని" అన్నాడు సూర్యం.

రవికి వాళ్ళ మాటలర్థంకాలేదు. "ఏమిట్రా మీ వుద్దేశం ?" అని అడిగాడు.

"ఇంకేముందిరా. 'రేపు ఇంగ్లీషు మాట్నీకి వస్తున్నామా, నువ్వు కూడా రావోయ్—రాజా!' అని ఆహ్వానించడంరా అది" అన్నాడు గిరి.

రవి ఒక్క నిముషం ఆలోచించాడు. "ఒరేయ్ వెనక్కివదండి!" అన్నాడు.

"ఎందుకు ?" అన్నారు యస్. బి. యస్. "రేపు మాట్నీకి అడ్వాన్సు బుకింగ్‌వుందేమో కను క్కొని ఇప్పుడే టిక్కెట్లు కొనేద్దాం" అన్నాడు. అందరూ నవ్వారు.

"ఫరవాలేదులే. ముందు రూముకి పద" అన్నారు యస్. బి. యస్.

రూముకి వెళ్ళేటప్పటికి రహమాన్ వీళ్ళకోసం ఎదురుచూస్తున్నాడు. రవి నౌఖరైన జోగులు తెచ్చిన కాఫీ, టిఫినూ ఆరగించి, రవి తాలూకు టిన్నులో సగం సిగరెట్లు వూదేస్తూ, జోగులుతో కబుర్లు చెప్తున్నాడు.

"హలో! రహమాన్ నీవు వెళ్ళిన పనేమైంది?"

"అద్భుతంగా ఫెయిల్యింది. అసలా అమ్మాయి దీపూరు కానేకాదు. అసలామె అమ్మాయేకాదు. ఆ మనిషికి ఫోటోయేలేదు" అన్నాడు కోపంగా రహమాన్.

"అదేమిట్రా, అమ్మాయి కాపోవడం ఏమిట్రా"

"కాదురా బాబూ. మనవాడిమీద మచ్చుమందు జల్లడానికి వచ్చిన మంత్రకత్తె! మాయామయి! ఈ సాటికి ఏ భూగృహంలోకో, పాతాళగృహంలోకో వెళ్ళిపోయుంటుంది. మనం వెంటనే ఏ భూతవైద్యుణ్ణయినా పట్టుకొని మనవాణ్ణి మనకు దక్కించుకోవాలి."

"రహమాన్! నువ్వు ఆగ్టేవాగకు. మేం యిప్పుడే సినిమానుంచి వస్తున్నాం. రవిప్రక్కనే ఆ అమ్మాయి కూచుంది. డ్రింక్సుతాగింది. రేపు మాటినీకి వస్తున్నాను కాసుకోమంది. ఇంత జరిగింతరువాత నీ మాటలెలానమ్ముతాం?" అన్నాడు సూర్యం.

"అయితే నన్ను వదిలిపెట్టి మీరంతా సినిమాకి వెళ్ళి ఆ అమ్మాయిముందు 'స్మైలై'పోయారన్న మాట. అలాంటప్పుడు నాగోల మీకెందుకు?" అని రహమాన్ కోపంగా వెళ్ళిపోబోయాడు. రవి రహమాన్‌ను పట్టుకొని, "ఒరేయ్! మేం ముందర అనుకోలేదురా. నువ్వెళ్ళిపోయింతరువాత గిరిగాడు సినిమా 'ప్రపోజలు' పెట్టాడు. తీరా హాల్లోకి వెళ్ళేసరికి ఆ అమ్మాయి కనిపించింది. ఇంతే జరిగింది" అన్నాడు. రహమాన్ కాస్త ఆగి "హూ!" అన్నాడు. అని జేబులోంచి ఒక ఫోటోతీసి రవికిచ్చాడు. రవి ఫోటో చూశాడు. తను వలచిన అమ్మాయిదే.

మిత్రబృందమంతా ఎగబడి ఆ ఫోటోను చూశారు. "హార్నీ! ఎంత నాటకమాడేవురా!" అని రహమాన్‌ని మెచ్చుకున్నారు. ఫోటో వెనకాల "సుజాత, దివాన్‌బహద్దర్ సాహిరాయుడుగారి అమ్మాయి, మహారాణీపేట" అని వుండడం చదివారు. రహమాన్‌ని ఆఫోటో ఎలా సంపాయించావో చెప్పమన్నారు.

"మెట్రోస్మెడియోతో మన ఫ్రెండు రామ్మూర్తికి అమ్మాయి గుర్తులన్నీచెప్పి, ఫోటోవుంటే ఇమ్మన్నానురా. ఫోటోఅన్నీ గాలించి ఇది తీశాం ఇద్దరమూ. ఈ అమ్మాయి జమిందారు సాహిరాయుడి


బుడుగు
'ఆంధ్రపత్రిక'లో
ప్రతిదినం



ఐటెక్స్ (కాజల్)

కళ్ళ అందాన్ని, కాంతిని పెంపొందించడమే గాక కళ్ళను చల్లగా ఉంచుతుంది.

అరవింద్ బిందీ కుంకుం

చాదు సున్నితమైన సువాసనతో వ్యక్తిగతాభిరుచులకు సరిపడునట్లు ఆగరంగులలో లభిస్తుంది.




అరవింద్ లేబొరేటరీస్,
పి. బి. 1415, మద్రాసు-33

తెలంగాణాజిల్లాలు, హైదరాబాదుతప్ప మిగతా ఆంధ్రప్రదేశ్‌కు ఏజెంట్లు! మెసర్సు ప్రగతి ఏజెన్సీస్, పులిపాటివారివీధి, విజయవాడ-1.

GP

నాలుక్కొయిటట. మద్రాసులో చదువుతోందిట. సెలవులకు వచ్చిందిట. ఏదో పెళ్ళి సంబంధం విషయంలో మొన్ననే వారింటికిపిలిపించి ఫోటో తీయించారట" అని ఆగాడు.

"అంతేనా, ఇంకేమైనా లాగావా?" అన్నాడు శివ. "చెప్పరా బాబూ!" అన్నాడు రవి.

"మరేంలేదురా. ఆయన చాలా చండశాసనుడట. ఇంటినిండా ఆయన వేటలో చంపిన పులుల చర్మాలేట. తన కూతుర్ని ఏ జమిందారుల అబ్బాయికోగాని ఇవ్వడేమోనని అనుమానంట."

"ఆఁ" అన్నాడు రవి. మిత్రబృందమంతా "ఆ! అదేమంత పెద్ద విషయంకాదులే. కాలేజీలో చదువుతున్న అమ్మాయి వాళ్ల నాన్నకు లొంగుతుందా, ఏమిటి? కాని, ఒరేయ్! రవి ఇప్పుడు నీ దృష్టంతా ఆ అమ్మాయికి నీమీద ప్రేమ కలగడం మీద కేంద్రీకరించవలెయ్యి. రేపు ప్రొద్దున్న మళ్ళీ


# మీరు ఉబ్బసం వల్ల బాధపడుతుంటే

ఎఫజోన్ బిళ్లలు మరల భారతదేశంలో దొరుకుచున్నవి. ఉబ్బసం, రొమ్ముపడిశెం, గుండెమంట, గుండెలలో కఫం, హే జ్వరం, తత్సంబంధమైన వ్యాధుల వల్ల బాధపడు వారికి ఎఫజోన్ గుణకారి. ఎఫజోన్ సేవించుటకు సులభమైనది. సురక్షితమైనది, రూఢిగా గుణమిచ్చునది శీఘ్రనివారణ గలిగించునది.

ఎఫజోన్ మాత్రమందలి వైద్య శాస్త్రీయమైన ఔషధ పదార్థముల గుణములు దిగువ వివరింపబడినవి :—

1. ఎఫజోన్ శ్వాసనాళములయొక్క కండరముల ఈడుపును నిరోధించే శక్తివంతమైన గుణమును గలిగియున్నది.

2. ఎఫజోన్ శ్వాసనాళములు మరియు గొంతులో గల గట్టి శ్లేష్మమును పలుచన పరచును. అందువల్ల అది సులభంగా దగ్గు మూలకంగా తొలగింపబడగలదు.

3. ఎఫజోన్ ఊపిరితిత్తులందలి రక్తనాళములలో అధికమైన ఒత్తిడిని నివారించును

4. ఎఫజోన్ గుండెలలోని అత్యాయాసకారక ఒత్తిడిని తగ్గించినవిచేసే శక్తిని కూర్చిఁచును

5. ఎఫజోన్ నరములను శమనపరచే గుణమును గలిగియున్నది. ఇందు మూలకంగా భయంకరమైన ఉబ్బసంయొక్క ముఖ్యగుణమైన దడతో కూడిన ఉగ్రస్థాను తొలగించును మరియు రొమ్ము పడిశెపు బాధైన ఎడతెగని దగ్గును తగ్గించును.

ఉబ్బసం వేగముగా తాకి విజృంభించును. కాని అది తాకిన స్వల్పమాత్రపు చిహ్నం కనిపించగానే ఒక ఎఫజోన్ బిళ్లను మ్రింగినయెడల మీకు రూఢియైన శీఘ్రనివారణకలుగును.

ఎఫజోన్ యొక్క యోగ్యమైన ప్రశంసనీయ గుణములు, దానిని వాడినట్టి అనేక వ్యాధిపీడితుల వల్లను, దానిని నిర్ణయించిన అనేకమంది డాక్టర్ల వల్లను, ఋజువు పరచబడినవి ఎఫజోన్‌లో అలవాటు కాగల ఓషధులు లేవు. ఇది 15, 45, 100 మాత్రలుగల ప్యాకెట్‌లలో కెమిస్టులందరి వద్దను, మందుల షాపులన్నిటిలోను దొరుకుచున్నది.




# EPHAZONE

ఎఫజోన్ నిర్మాతలు మరియు పంపిణీ దారులు:

జె.ఎల్. మారిసన్, సన్ అండ్ జోన్స్,

ఇండియా లిమిటెడ్

[illegible]

కలుద్దాం" అని తన దగ్గర సెలవు తీసుకున్నారు.

మర్నాడు ప్రొద్దున్న ఏడు గంటలకి నిద్ర నుంచిలేచి, జోగులు తెచ్చిన కాఫీ, టిఫెన్ తినడం పూర్తిచేసి, సుజాత ఫోటో తీసిచూసి (హృదయానికి హత్తుకొని) గడ్డంగీయడం కార్యక్రమం ఆరంభించాడు రవి. జోగులు రూము శుభ్రం చేస్తున్నాడు.

"ఒరేయ్! జోగులూ, నీకు హీరోయినుగారు తెల్సునా?"

"పేరు విన్నానండి" "సుజాత నెరుగుదువా?" "తెలీదండి" "మరేం తెల్సునురా?"

"తక్కినదంతా తెలుసండి" అన్నాడు జోగులు. రవి జోగులువేపు చూశాడు.

"రాత్రి రహమాన్‌గారు చెప్పారండి, బాబూ! మీసం పూర్తిగా తీసెయ్యకండి. అందమంతాపోతుంది. "జోగులూ! మనం మీసం గురించి మాట్లాడటం లేదు." "చిత్తం"

"అసలు ఈ రోజుల్లో హీరోలకు మీసంలేదు తెలుసా?"

"తమరికి మీసంవుంటే చాలా అందం ఇస్తుంది బాబూ"

"అది నీ అభిప్రాయం. కాని నా అభిప్రాయం అందుకు వ్యతిరేకం. కాబట్టి నా అభిప్రాయం మన్నించాలి. ఒప్పుకుంటావా?"

"చిత్తంబాబూ. కాని నేను నా అభిప్రాయం మార్చుకోలేను."

"అయితేసరే. రెండు కప్పులు కాఫీ ఫ్లాస్కులో పోయించుకురా!" అన్నాడు రవి కోపంగా. జోగులు, రవి నౌఖరనడంకన్నా, అంతరంగిక కార్యదర్శి అనచ్చు. జోగులు బాగా చదువుకున్నాడు. ఫిఫ్తుఫారం పాసయ్యాడు. చాలా వూళ్ళు తిరిగాడు. రవి తండ్రి దగ్గర నౌఖరుగా చేరాడు తిండికి గతిలేక. అతన్ని సామాన్య నౌఖరుగాచూడక, అందరూ గౌరవంగా చూస్తారు. రవి చదువుకోసం విశాఖపట్టణంలో కాపురం పెట్టిన దగ్గర్నుంచి జోగుల్ని అతని దగ్గ వుంచారు. రవి అంటే అతనికి విపరీతమైన ప్రేమ.

జోగులుమీదకోపంకొద్దీ, రవి పూర్తిగా మీసం తీసేశాడు. మిత్రబృందంరాగానే అవాళ్టి కార్యక్రమం చర్చించడం ప్రారంభించారు. అవాళ ఏమైనాసరే రవి సుజాతతో మాట్లాడాలనే తీర్మానం ఆమోదించారు. అంతేకాకుండా అవాళ 'మాటినీ'కి తామంతా అనవసరమనీ, ఒక్క రవిమాత్రం వెళ్తే చాలుననీ నిశ్చయించారు. ఎందుకంటే వీళ్ళంతా వున్నారని ఆమె బిడియపడవచ్చు. పైగా ఆమె కూడా ఒక్కర్తే రావచ్చు. అలాంటప్పుడు రవి కూడా ఒక్కడే వెళ్ళడం సమంజసం. తాము సినిమా వదిలిపెట్టే టైముకి వచ్చికలుస్తామని హామీ యిచ్చారు.

రెండుగంటలకే పూర్తిగా ముస్తాబై రవి థియేటరు దగ్గర హాజరయ్యాడు. సుజాత ఎప్పుడు వస్తుందా? అని ఎదురుచూస్తూ, నిమిషమొక యుగంగా గడపసాగాడు. సినిమా ప్రారంభించే టైమయింది. మెల్లిగా టిక్కట్టుకొని మేడమెట్లు ఎక్కుతున్నాడు. సరిగ్గా అదే సమయానికి సుజాత కార్లోంచి దిగివస్తోంది. రవి ఆనందం పట్టలేక పోయాడు. వెంటనే ఆమె కెదురుగుండావెళ్ళి "హలో

మీ కిష్టమైన నూనెల్లో నానబెట్టబడు
కాష్మీర్-కుసుం
కేశములను పెరిగించును. అకాలనెరసువహాన్పును.
చరుమ ఉపద్రవములకు
సాంటలక్స్ ములాము
చరుమ అపాయములకు
"కోడు" మార్కు శ్రేష్ఠమైన ఉదువత్తులు, సువాసనలు & ఫ్లవర్ డస్ట్ పౌడర్లకు
నంజనగూడు పండ్లపొడి & అపూర్వ ఔషధములు
సోల్ ఏజంట్లు: యునైటెడ్ కంసరన్, మదరాసు, (హైదరాబాద్, విజయవాడ)
నంజనగూడు ఔషధములకు ఒక టవునుకు ఒక స్టాకిస్టును ఆహ్వానించెదము.



# బించ్చివక్కరహస్యం

సుజాతా. మీకోసం ఇంతసేపటినుంచి ఎదురు చూస్తున్నాను" అన్నాడు. ఆమె నవ్వి, వెనక్కి తిరిగింది. అప్పుడు రవికి సుజాత వెనక్కాల నల్లగా, లావుగా, పొడుగ్గావున్న ఒక మీసాలరాయుడు కన్పించాడు. రవి గతుక్కుమన్నాడు. సుజాతతోపాటు వేరొక మగ వ్యక్తివస్తాడని తను వూహించలేదు. సుజాత, ఆ వ్యక్తితో, "ఈయన నా ఫ్రెండునాన్నా. పేరు రవి. షూటింగంటే చాలా ఇష్టం. వీరు మా నాన్న" అని రవికి పరిచయంచేసి, రవిని క్లిష్టపరిస్థితిలోంచి తప్పించింది. రవికి ప్రాణం లేచివచ్చింది. "నమస్తే" అన్నాడు.

పాపారాయుడుగారికి రవి లక్షణాలేమీ నచ్చలేదు. రవికి షూటింగంటే ఏమిటో తెలుసున్నట్లు ఆయనకు తోచలేదు. అయినా ఆయన ఏమీ మాట్లాడలేదు. ముగ్గురూ హాలులోకి వెళ్లారు. రవిప్రక్కన పాపారాయుడుగారూ, ఆయన ప్రక్కన సుజాతా కూర్చున్నారు. రవి ప్లానంతా తల్లక్రిందులైపోయింది. అదృష్టవశాత్తూ సుజాత ముందు కుర్చీలో ఒక పొడుగాటి మనిషి కుర్చున్నాడు. ఆట ప్రారంభమవగానే సుజాత తనకు, ముందుకూర్చీలో కూచున్న వ్యక్తి తల అడ్డంవచ్చి, కన్పించటంలేదంది. పాపారాయుడుగారు తన కుర్చీలో కూతుర్ని కూర్చోమని, తను ఆమె కుర్చీలో కూర్చున్నారు. రవి మొహం వికసించింది. సుజాత తెలివి తేటల్ని మనసులో ఎంతో మెచ్చుకున్నాడు. సుజాతలాంటి అమ్మాయి ఈ ప్రపంచంలో వుండదని నిశ్చయించాడు.

సినిమాలో పాపారాయుడుగారు లీనమైయున్న సమయంచూసి "సుజాతా, నువ్వు ఎంతో మంచి దానివి" అన్నాడు మెల్లిగా రవి. సుజాత అతన్ని మాట్లాడవద్దని సైగ చేసింది చీకట్లోనే. రవికి ఉమాత్రం జవాబుచాలనిపించింది.

విశ్రాంతి సమయంలో పాపారాయుడుగారు చుట్ట కాల్చుకోవడానికి బయటికెళ్లారు. రవి ఆమెతో మాట్లాడడానికి తహతహపడుతున్నాడని గ్రహించి సుజాత, "అసలు నే నొక్కర్తినే వద్దామనుకున్నాను. తీరా బయల్దేరేటప్పటికి మా నాన్న తను కూడా వస్తానన్నారు" అంది.

"భూత లేదిసవేళ మంచిదికాదు" అన్నాడు రవి నిట్టూరుస్తూ.

"అదుగో! మా నాన్న వస్తున్నారు. రేపు బీచిలో కలుద్దాము. సాయంత్రం అయిదు గంటలకు" అని రవితో మెల్లిగాచెప్పి, తండ్రి వచ్చేటప్పటికి ఏమీ ఎరగనిదానిలా కూచుంది. రవి వరేసని తలూపాడు. పాపారాయుడుగారు, రవిని ఏం చేస్తున్నదీ, ఎక్కడ వుంటున్నదీ అడిగారు. ఆయన ఎక్కువ మాట్లాడేమనిషికాడు. ప్రతిక్షణమూ తను జమీందారుననీ, దివాన్‌బహద్దర్‌ననీ జ్ఞాపకం వుంచుకుంటాడు. ఆరోజులు పోయినా, ఆ శీవిమాత్రం పోకూడదని ఆయన మతం. రవి జాగ్రత్తగా సమాధానమిచ్చాడు.

సినిమా అయిపోగానే తండ్రీ/కూతుళ్లిద్దరూ కారెక్కి వెళ్లిపోయారు. సుజాత రవివేపు మర్చిపో



రుధి షాపెస



అతి త్వరగా
'స్టార్ట్'
అగుటకు
ఎల్లప్పుడూ సిద్ధం

మీరు 'సెల్ఫ్ స్టార్టర్' ను యెన్నిమార్లు ఉపయోగించినా కూడా, మీరు వాడే సిల్వర్ ఎక్సైడ్ యొల్లప్పుడూ బరువు లాగుతుంది. మీ సిల్వర్ ఎక్సైడ్ బ్యాటరీ యొక్క కాలం ఉపయోగించేట్లుగా అధికకాలము మనగల ప్రత్యేక మైక్రోపోరస్ ప్లాస్టిక్ పోర్టిక్ సెపరేటర్లు, త్వరగా అరగని పిబి 35 అలాయ్ ప్లేట్లు కలిగి తయారైంది.

ఇకా విశేషమేమంటే—

కొగాటుకు విలుగాలి, అఘాతాల తట్టుకోగల బలమైన రబ్బరు కంటేయినరుగలదు.

అడిగి తీసికోండి

సిల్వర్
ఎక్సైడ్


మింగటి ఆగినా ఇది సాగిపోతూంటుంది.

FBSC 35

క్లోరైడ్ & ఎక్సైడ్ బ్యాటరీస్ (ఈస్టర్న్) ప్రైవేట్ లిమిటెడ్
మద్రాసు, ఆంధ్ర, కేరళ, మైసూరు రాష్ట్రాలకు ప్రధాన ఏజంట్లు:
జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, మద్రాసు-2.
బ్రాంచీలు: కోయంబత్తూరు. బెంగుళూరు. సికింద్రాబాదు.

# బుచ్చమ్మరహస్యం

వద్దన్నట్టుగా ఒక చూపు చూసింది—కారెక్కే ముందర. రవి, తప్పకుండా జ్ఞాపకముంచుకుంటా నని కళ్ళతో జవాబిచ్చాడు.

రవి వాళ్ళని సాగనంపి వెనక్కి తిరిగేసరికి మిత్రబృందం అతన్ని చుట్టుముట్టేసి, "ఒరేయ్! తాజా వార్తలన్నీ మాకు తొందరగా అందించరా" అని అడిగారు. రవి జరిగిందంతా చెప్పాడు.

"ఫూ! అయితే 'మామ' కూడా రంగంలో ప్రవేశించాడన్నమాట! నిన్ను ఎలా 'ఇంట్రడ్యూస్' చేసింది?" అని అడిగాడు సూర్యం.

"నాపేరు బాగా గుర్తుంచుకోండిరా. నాకు షూటింగంటే చాలా యిష్టం అంది తండ్రితో."

"రైటే. మనందరం పిక్చరు షూటింగ్ త్వరలోనే మొదలుపెడ్దామనుకొంటున్నాంగా!"

"పిక్చరు షూటింగ్కాదురా! రైఫిలు షూటింగురా. మామకి వేటంటే చాలా ప్రీతి. అందుకని, మనవాడిని ఆయనకు ప్రీతిపాత్రుడిని చెయ్యడానికి అలా చెప్పింది" అన్నాడు రహమాన్.

"నిజమేరా! చాలా చికాకే వచ్చింది" అన్నాడు రవి.

మిత్రబృందం రవికి షూటింగులో ట్రైనింగ్ ఇప్పించడానికి నిశ్చయించారు. కాబోయే మామగారిని మంచి చేసుకోవాలంటే అది చాలా అవసరమని అభిప్రాయపడ్డారు.

మర్నాడు సాయంకాలం బీచిలో రవీ, సుజాతా కలుసుకున్నారు. ఇద్దరూ సముద్రపుటొడ్డున, దూరముగానడిచి ఏకాంత స్థలంలో కూచున్నారు. సముద్రపు హోరు, తరంగాల జోరు రవి హృదయంలో ప్రేమను పొంగింపజేశాయి.

"సుజాతా నిన్ను మనసారా ప్రేమిస్తున్నాను. నువ్వులేందే బ్రతకలేను."

"మిస్టర్ రవీ, మిమ్మల్ని చూసినప్పుడే నా మనసు మీ కర్పించేశాను."

"నిజమేనా! నేను చాలా అదృష్టవంతుణ్ణి."

"నేను చాలా నిర్భాగ్యురాల్ని."

"ఏం? ఎందుచేతా?"

"మిమ్మల్ని మనసారా ప్రేమించాను కాని, మా నాన్న నా కప్పుడే ఇంకొక సంబంధం నిశ్చయించేశాడు."

"ఆఁ! నువ్విష్టపడ్డావా? నా ఆశలన్నీ నీమీదే పెట్టుకున్నాను సుజాతా."

"నా ఇష్టాయిష్టాలతో ఆయనకు నిమిత్తం లేదు. ఆయన కెంతసేపూ జమిందారీ హోదా మీదే దృష్టి. జమీలన్నీపోయినా, ఆ అహంభావం పోలేదు. ఒక పెద్ద జమిందారుగారబ్బాయికి నన్నిస్తానని మాట ఇచ్చేశాడు."

"అరె! ఇప్పుడెలా? ఎలాగైనా మన మాసంబంధం తప్పిపోయేట్టు చెయ్యాలి."

"అది చాలా కష్టం. వారికి నా ఫోటో పంపారు. వాళ్ళకు నేను నచ్చానట. తొందర్లోనే ముహూర్తాలు పెట్టేద్దామని చూస్తున్నారు."

"నీ కిష్టంలేదని చెప్పలేదా?"

"నేనూ మా అమ్మా కూడా ఎంతచెప్పినా ఆయన వినలేదు."

—సశేషం]




American model REVOLVER

చోరుల నుండి, అడవి మృగములనుండి మిమ్ము కాపాడుకోండి. వనభోజనములు, యాత్రలు, నాటకములకు చాల ఉపయోగకరమైనది. ఆటోమేటిక్ ఆరు తూటాలుగలది, తేలికైనది. దీని పెద్ద శబ్దము, ప్రకాశమైన మంట మిమ్ము ఆపదలనుండి కాపాడును.

| ధర | నెం. | 333 | 444 | 555 |
|---|---|---|---|---|
| | రు. | 6 | 8 | 13 |

25తూటాలు ఉచితం: ఆపైన ప్రతి 100 తూటాలు రు. 3. లెదరుకేసు రు. 4. పోస్టేజి రు.2. లైసెన్సు అనవసరం. ఒకే ప్యాకింగులో రెండు రివాల్వర్లు తెప్పించుకున్న పోస్టేజి, ప్యాకింగు ఉచితం.

AMERICAN TRADING COMPANY (WAP), JULLENDER CITY.,





కృష్ణాలేబరేటరీ బెజవాడ



యాలక్కాయ, లవంగము

**తాంబూలములకు**

యిప్పుడు అక్కరలేదు.

**రుచి** RUCHI

సుగంధ ద్రవ్య సముదాయము

అన్ని కిరాణాకొట్లలో దొరకును.
కిళ్ళీకొట్లలో వాడబడుచున్నది.

నానాకాస్మటిక్సు, విజయవాడ-2.



**శ్రీబాలాంజనేయ ప్రశ్న**

సంతానము, రోగములు, గ్రహబాధలు, వివాహం, పారిపోయిన పశువులు, మనుష్యులయొక్క ఆచూకీ, దొంగిలించిన సొమ్ము, వీడిపోయినభార్య మొదలగు 5 ప్రశ్నలకు వెంటనే వ్రాసి పంపగలను. రూ 2 ఎం.ఓ. చేయండి. నెలలవారీగా 12 నెలలకు 1 సంవత్సరం జాతకము రూ 2. పూర్తిపేరు, జాబువ్రాసిన టైము తెలిపిన చాలును.

హనుమాన్ జ్యోతిషాలయము, 10వ లైను, అరండల్ పేట, గుంటూరు2.



**PAKCO** ప్యాకో స్లో-స్పీడ్, కోల్డు స్టార్టింగ్ క్రూడ్ ఆయిల్ ఇంజనులు


—: ప్రత్యేక లక్షణములు :—

* పనిచేయ ప్రారంభించుట తేలిక
* తక్కువ ఇంధన ఖర్చు
* క్రమమైన నడక
* దిట్టమైన నిర్మాణం
* ఎక్కువ మన్నిక
* అద్భుతంగా పనిచేయును
* ఫాస్ట్ ఫ్యూయల్, ఇంజక్షన్ పరికరములు



మద్రాసు, ఆంధ్ర, కర్నాటక, కేరళ రాష్ట్రములకు ఏజెంట్లు:

Grams: LAMP **K. S. SHIVJI & CO,** (Estd 1903)
Phone: 22017 పోస్టుబాక్సు నెం. 6, 178-79 బ్రాడ్వే, మద్రాసు-1.




(గతసంచికతరువాయి)

రవికి అంతవరకూవున్న ఉత్సాహమంతా నశించింది అయినా అతను ధైర్యాన్ని కోలుపోలేదు "సుజాతా! అధైర్యపడకు నీ కిష్టమైతే మనిద్దరం ఏ బొంబాయైనా వెళ్ళిపోదాం మనకి డబ్బుకు లోటులేదు. స్నేహితులకు కొదవలేదు అక్కడ రిజిష్టర్డు మారేజి చేసుకుందాం"

"వద్దు రవీ! అటువంటి పని చెయ్యడానికి నా మనసొప్పదు"

రవి కాస్సేపు ఆలోచించి, "పోనీ నేను కూడా వచ్చి మీ నాన్నగారిని అడిగిచూడనా?"

సుజాత ప్రయత్నించి చూడమంది అవాళ రాత్రి రవి రూములో మిత్రబృందమ్ ఈ వార్తవిని చాలా విచారించారు పరిస్థితి చాలా క్లిష్టమైనదనే అభిప్రాయం వెలిబుచ్చారు

"అందుకే ప్రేమబాట బహుదుర్గమమైన దన్నారు!" అని గిరి అన్నాడు

"బాట ఏమిట్రా? నీ మొహం బాటాలేదు గీటా లేదు. బాటా షూ కంపెనీలాగా!— 'గాలిలో తేలిపోవడమే ప్రేమ లక్షణం' అంటే "ఏరోప్లేనెక్కి ఢిల్లీయో, బొంబాయో, చెక్కేయడం మంచిది" అన్నాడు సూర్యం.

రవి "లాభంలేదురా ఆ 'ప్రపోజలికి' ఒప్పుకోలేదు" అన్నాడు

"ఇదుగో అబ్బాయ్! ఆడవాళ్ళతో అన్నీ చెప్పి చేస్తే ఇలాటి చిక్కులే వస్తాయి. "స్త్రీబుద్ధిః ప్రళయాంతకః" అని వూరికే అనలేదు టాక్సీ మాట్లాడదాం షికారెళ్దాం రమ్మని ఆవిడిని ఎక్కించు. కబుర్లుచెప్తూ అనకాపల్లిరోడ్డు పట్టించేద్దాం మీ యింటికి సరాసరి తీసికెళ్ళు మీ నాన్నదగ్గర కెళ్ళి, "ఇదిగోనాన్నా మీ కోడలు" అని చూపించు ఆవిడా ఏమి అనలేదు" అన్నాడు రహమాన్

"ఎందుకనలేదూ? 'అబ్బాయి ఈ పప్పులేమీ వుడకవ్ మా యింటికి తీసికెళ్ళి నన్ను దిగబెట్టూ!' అందంటే అప్పుడు మనవాడిగూబ గుయ్యిమంటుంది. అసలు విషయం అది కాదురా బాబు అదేమిటో నేను చెప్తానుండు ఒరేయ్, రవీ! జోగుల్ని పిలవరా!" అని సత్యం పురమాయించాడు రవి జోగుల్ని పిలిచాడు

జోగులు రాగానే సత్యం "జోగులా నువ్వు మాకో సాయం చెయ్యాలి" అన్నాడు.

"చిత్తంబాబూ సెలవివ్వండి"

"నేనూ అదే అందామనుకుంటున్నాను మా బుర్రలు వేడెక్కిపోయాయి 'బాదంగీరు' పట్రా" అని గిరి పురమాయించాడు జోగులు వెళ్ళబోతుంటే సత్యం ఆగమన్నాడు

"జోగులా, 'బాదంగీరు' తరవాత తెద్దువుగాని, ముందు రవిగాడి విషయంలో నీ సలహా ఏమిటో చెప్పు" అన్నాడు సత్యం తక్కిన వాళ్ళకూడా జోగుల్ని సలహా అడగడం మంచిదేనన్నారు

"బాబూ! పాపారాయుడుగారు మహాపొగరుబోతు ఆయన్ని అదుపులో పెట్టాలి. లేకపోతే లాభంలేదు నాకు నాలుగు రోజులు గడువిస్తే అసలు సంగతేటో, దానికి తగిన మందేటో కనుక్కుంటా" అన్నాడు జోగులు.

"రైట్ ఇవాళ్టినుంచీ అయిదో నాటికల్లా నీ సలహా మాకు అందాలి సరే, వెళ్లి బాదంగీరు పట్రా" అన్నాడు సత్యం జోగులు వెళ్లాడు

రవి, "వీడి ఇంత తెలివితక్కువ బుర్ర అనుకోలేదురా చివరకు జోగులా మనకి సలహా ఇచ్చేది? వాడికి అసలు మతేలేదు నిన్నపొద్దున్న నన్ను మీసం గీసుకోవద్దని గోలపెట్టాడు అలాంటివాడి సలహా

(42-వ పేజీ చూడండి)

ఎలా వుంటుందో చూడండి!" అన్నాడు మండి పడుతూ.

"ఒరేయ్ రవీ! నీకు తెలియదుగానీ, జోగుల్ని చాలా అద్భుతమైన బుర్రరా చూస్తూవుండు వాడు - ఎటువంటి సలహా ఇస్తాడో!" అన్నాడు సత్యం.

"ఏమైనాసరే, నేను స్వయంగావెళ్ళి పాపా రాయుడుగార్ని అడిగేస్తాను తన కూతుర్నివ్వనంటే, సత్యాగ్రహం ప్రారంభిస్తాను" అన్నాడు రవి

"సరేరా ప్రస్తుతం అదేమార్గం కనిపిస్తోంది మనమంతా కట్టకట్టుకు ఆయనింటికి వెళ్దాం మీ అమ్మాయిని మావాడికిచ్చి పెళ్ళిచేస్తారా, లేదా?' అని అడిగేద్దాం" అన్నాడు సూర్యం

మిత్రబృందం బాదంగీరులు సేవిస్తూ, ఘాటైన ఈ నిర్ణయానికి వచ్చేశారు మర్నాడు ప్రొద్దున్న, పాపారాయుడుగారింటికెళ్ళి, సుజాతను రవి కివ్వ దల్చుకున్నాడో లేదో కనుక్కుందామని నిశ్చయించారు.

పాపారాయుడుగారు ఈ దేశంలో రెండే తరగతులున్నాయని నమ్మకం గలవారు జమిందారులూ, రాజులూ, మహారాజులూ ఒక తరగతీ, తక్కినవారంతా ఒక తరగతి మొదటి తరగతివాళ్ళు దర్జాగా వేటా, పార్టీలూ, కులాసా జీవితంతో కాలం గడపాలి రెండవ తరగతివాళ్ళు కష్టించి పనిచేసి ధనార్జన చెయ్యాలి ఆయన కలెక్టర్లకూ, గవర్నర్లకూ, మహారాజులకూ విందులిస్తూ, బ్రిటిష్ హయాంలో దివాన్‌బహద్దరు సంపాదించాడు ప్రస్తుతంలో జమీపోయి రాబడి తగ్గినా, హోదామాత్రం పోగొట్టుకోదల్చుకో లేదు ఇంట్లో నౌకర్లూ, గుమస్తాలూ, పరివారం చాలామంది వుంటారు ఆయన ఆస్తికన్నా, అప్పే ఎక్కువని పుకారుంది సుజాత ఆయనకు ఒక్కర్తే కూతురు. ఇద్దరు కొడుకులు మంచి ఉద్యోగాలలో వున్నారు ఒకాయన జడ్జీ మరొకరు కలెక్టరూ సుజాతకు గొప్ప జమిందారీ సంబంధం తేవాలని ప్రయత్నంచేసి, ఒక సంబంధం తెచ్చారు పిల్లవాడు అందంగా వుండడు. సుజాతకు నచ్చలేదు.

పాపారాయుడిగారి వుద్దేశంలో సుజాత అభిప్రాయం తీసుకోవలసిన అవసరంలేదు తన మాట ప్రకారం ఆమె వివాహమాడాలి కాని సుజాత ఈ సంబంధానికి విముఖత చూపిస్తోందని తెలిసి ఆయనకు కోపం వచ్చింది ఈ రోజుల్లో పిల్లలు బొత్తిగా పెడసరి పోతున్నారని ఆయన అభిప్రాయపడ్డారు

అవాళ ప్రొద్దున్న గుమస్తా వచ్చి, తనను కలుసుకోవడానికి నలుగురైదుగురు యువకులు వచ్చారనగానే ఆయన చిరాకుపడ్డారు ఎవరో చందాల కోసం వచ్చివుంటారనుకున్నారు తెల్లవారిలేస్తే బోలెడుమంది విరాళాలకోసం వస్తూంటారు అలాంటి వాళ్ళేననుకొని ఆఫీసు గదిలోకి ప్రవేశపెట్టమన్నారు

ఒక అరగంటవేచివున్నాక మిత్రబృందానికి పాపారాయుడుగారి దర్శనమైంది ఆయన వస్తూనే, "మీరు విరాళంకోసం వచ్చారనుకుంటాను" అని అన్నారు తను ప్రతి అంగుళంలో కూడా జమీందారు నన్నభావంతో

"కాదండి వివాహంకోసం వచ్చేమండి."

# బుచ్చమ్మరహస్యం

(20-వ పేజీ తరువాయి)

"సరే అందుకోసం వచ్చినా నా అభ్యంతరంలేదు. నాకు తోచినసాయం చేస్తాను"

"థాంక్స్ మేం మీరు ఒప్పుకోరేమోననుకున్నాం. మావాడు అన్ని విధాల మీ అమ్మాయికి తగిన వాడండి" అన్నాడు సత్యం. పాపారాయుడుగారికి తనకూతురు ప్రస్తావన ఎందుకు వచ్చిందో అర్థం కాలేదు. "మీరు చెప్పేదేదో సరిగ్గా చెప్పండి" అన్నారు కొంచెం చిరాకుగా

"అబ్బే ఏం లేదండి మావాడు మిస్టర్ రవి బి కావ్ (ఫెయిల్డు) మీ అమ్మాయిని చాలా—చాలా ఇదిగా—ప్రేమించాడు" అన్నాడు సూర్యం

"అసలు ప్రేమ గుడ్డిదని అన్నారుకాని, ప్రేమ గుడ్డిదికాదనీ, ఆఖరుకు ప్రేమకు చత్వారం కూడా లేదని, వీళ్ళ ఇద్దరి ప్రేమచూస్తే తెలుస్తుంది ఈడూ, జోడూ . " అని సూర్యం, రవి,

---

ఒక సెలూన్‌లో గడ్డం గీయడానికి ముందు, గడ్డం కింద పటిక రాస్తున్నాడు మంగలి. గడ్డం చేయించుకోడానికి వచ్చిన వాడు "ఏమిటి తెగకుండానే పటిక రాస్తున్నావు" అన్నాడు.

మంగలి:-ముందు జాగర్త ఎందుకైనా మంచిదండి. ఎంతో మంది రోజూ తెగిపోతోందని గోలపెడుతున్నారు.

యం. యం ఖాన్ (రాజమండ్రి)

---

సుజాతల ప్రేమ వర్ణించబోతుంటే పాపారాయుడు గారికి కోపం వచ్చింది

"నాన్సెన్సు ఎవడా రవి? నా కూతురివేపు కన్నెత్తి చూడ్డానికివాడికెన్నిగుండెలున్నాయి? పాపారాయుడుతో ప్రేమ కబుర్లాడడానికి వచ్చారా మీరంతా? నాకు అట్టే కోపం తెప్పించకుండా పొండి" అని అరచారు పాపారాయుడుగారు

మిత్రబృందం ఆయన మూర్ఖతకు చాలా విచారించారు ఆయనంతమొండిగా ప్రవర్తిస్తూంటే తాము చేయుగలిగిందేమీలేదని అనుకున్నారు

"అయ్యా! ఇద్దరు ప్రేమికుల్ని విడదీయడం మహాపాపం! మీ అమ్మాయి భవిష్యత్తు గురించి కూడా మీరు ఆలోచించండి" అన్నారు అంతా కలిసి

"మీకు మతులు సరిగావుంటే మీ భవిష్యత్తు గురించి ఆలోచించి ఇక్కడనుంచి వెళ్ళిపొండి నాకు కోపంవస్తే ఏం జేస్తానో నాకే తెలియదు నా కూతురు పెళ్లి సంబంధం గురించి మాట్లాడే వాళ్లైనా మీకులేరు" అన్నాడు పాపారాయుడు గారు ఉగ్రనారసింహావతారం ఎత్తి.

ఆయన చెప్పినదాన్లో కొంత సత్యంవుందనీ, అట్టేసేపువుంటే ఆయన ఏ తుపాకిలాంటిదైనా పట్టుకొని వెంటబడవచ్చనీ, యస్. బి. యస్. వెంటనే విజయవంతంగా తిరోగమించారు. రవి రూములోకి చేరుకోగానే ఒక్కొక్కరూ నాలుగేసి బాదంగీరులు త్రాగారు

"ఎంతపని జరిగింది! మన యస్. బి. యస్. పేరూ, ప్రతిష్ఠ గంగపాలైంది" అని గుండెలు బాదుకున్నాడు గిరి

"నాకు తెలుసురా మనవాడు బొత్తిగా మైకంలో పడిపోయాడు కాస్త ముందూ వెనకా చూసుకొని మరీ ప్రేమించివుంటే ఈ తిప్పలు లేకపోవును" అన్నాడు రహమాన్

"అసలీ పాపారాయుడికి ప్రేమంటే ఏమిటో తెలుసునా? అని నా అనుమానం"

"ఒరేయ్! బ్రదర్స్ నా గురించి మీరుపడ్డ శ్రమకు చాలా కృతజ్ఞుణ్ణి ఇక చేయువలసింది ఒక్కటేవుంది. అది ఏమిటంటే పొటాసియమ్ సైనేడు . . . . "

"ఆఆ! అంతమాటే. వీల్లేదురా అంటే వీల్లేదు "బ్రతికియుండిన సుఖములు బడయవచ్చునురా" అన్నాడు సత్యం అని "జోగులూ!" అని పిల్చాడు వీళ్ళ సంభాషణంతా ఆలకిస్తున్న జోగులు "ఏంబాబూ?" అంటూ వచ్చాడు

"చూశావా ? ఎటువంటి చిక్కొచ్చిందో !"

"చిత్తం చూశానండి"

"రవి ఏమంటున్నాడో విన్నావా?"

"విన్నానండి"

"అయితే ఏదైనా ఉపాయం ఆలోచించావా?'

"ఆలోచించానండి"

"అయితే వెంటనే చెప్పు"

"రేప్పొద్దునదాకా గడువు కావాలండి"

"సరే" అన్నాడు సత్యం రవి విచారంగా చిన్న చిరునవ్వు నవ్వాడు "సత్యం! ఎందుకూనన్ను మళ్లీ ఆశాపాశంతో బంధిస్తావు ఉపాయాలకి జోగులా దొరికాడు? మనకి ఆ అదృష్టంలేదు సుజాతలాంటి అమ్మాయి నాలాటి నిర్భాగ్యుడికెలా లభిస్తుంది?" అని దీనవదనంతో సిగరెట్టు వెలిగించాడు

మిత్రబృందం అవాళంతా రవిని ఓదారుస్తునే వున్నారు పాపారాయుడికి అనేక బిరుదులు (పాపాల భైరవుడూ, పాషాణహృదయుడూ, ఇత్యాది) ప్రసాదించారు సుజాత కూడా తెలివిగా ప్రవర్తించటం లేదని వాపోయారు రవి, పక్కమీద పడుకొని దిండులో తల పెట్టుకుని, అంటే మొహం దిండులోకి కూరుకుపోయేట్టు పెట్టేసి, నోటిమాట లేకుండా ఈ ప్రపంచమంతా మిధ్య అనే నిర్ణయానికి వచ్చిన వాడిలా ఆలోచిస్తూ ఆ రోజల్లా గడిపాడు. జోగులు సాయంకాలం తన కవసరంవుందని అయిదు రూపాయలు అడిగి పట్టుకుపోయి మరి రాత్రి రాలేదు మిత్రబృందం రాత్రంతా రవి రూములో, చతుర్ముఖయజ్ఞాన్ని జరిపించారు అంతేకాకుండా సత్యం బజారులో ఒక మాంత్రికుడి దగ్గరికివెళ్ళి "బగళా కవచం" (ఇది ధరించిన సర్వ కోరికలూ

సిద్ధించును) పట్టుకొచ్చి రవి మెడలో కట్టేడు రహమాన్ ఒక ఫకీరుని ఆశ్రయించి తాయెత్తు తెచ్చియిచ్చాడు. "ఇవన్నీ దేనికిరా?" అని రవి అడిగితే "స్త్రీ వశీకరణానికి" అని చెప్పారు "నీమొహం! మనకు కావలసింది స్త్రీ వశీకరణంకాదురా! పురుష వశీకరణం, పాపారాయుడి అంగీకారం" అని రవి చెప్పగా, రవిని అనవసరంగా మాట్లాడొద్దని, ముబ్బరంగా పడుకోమని చెప్పారు

తెల్లవార్లూ పేకాటాడి పండుకొన్నరవికి పొద్దున్న పది గంటలకి జోగులు కాఫీతెచ్చి లేపాక మెలకువ వచ్చి కాఫీ త్రాగాడు కాఫీ తాగాక రవికి తన స్థితి జ్ఞాపకానికి వచ్చింది ఇవాళో, రేపో తను ఈపాడు జీవితాన్ని వదిలిపెట్టెయ్యదల్చుకున్నాడు సుజాతలేని బ్రతుకు అంధకారమయం

"జోగులూ! నాకీ జీవితంమీద విరక్తి పుట్టేసింది"

"అవసరంలేదుబాబూ"

"ఏమిటవసరంలేదు"

"తమరు నేను చెప్పినట్లుచేస్తే, పాపారాయుడుగారు సుజాతమ్మని మీకిచ్చి పెళ్ళి చెయ్యడానికి ఇష్టపడతారు"

"అయితే సరే నువ్వు చెప్పినట్లే చేస్తాను చెప్పు"

"బాబూ ప్రతి మనిషి ఎప్పుడో ఒకప్పుడు పొరపాటు చేస్తాడు కొంత కాలానికి తన తప్పు తెలుసుకొని సిగ్గుపడతాడు తన పొరపాటు వీలైనంత వరకూ బయటపడకుండా వుండాలని కోరతాడు దానికి తగిన ప్రయత్నం చేస్తాడు అది కొంత కాలానికి మాసిపోతుంది ఆ వ్యక్తి నలుగురులో ఘరానాగా బ్రతుకుతాడు ఎప్పుడైనా ఎవరైనా 'నీ పాత చరిత్ర బైటపెడతాం' అని బెదిరిస్తే, వాళ్లను సంతోషపెట్టడానికి ఏపనైనా చేస్తాడు పాపారాయుడు జీవితంలో అటువంటిదేదైనా వుందేమోనని ఈ నాలుగు రోజులబట్టీ కనుక్కోడానికి ప్రయత్నం చేశాను"

రవిలో కొంచెం చురుకుపుట్టింది జోగులు మాటల్లో కొంత నిజం వుందని గ్రహించాడు ఆతృతగా "ఏదైనావుందా?" అని అడిగాడు

"ఉంది దానిని 'బుచ్చమ్మ రహస్యం' అని పిలవచ్చు దానికి సంబంధించిన ఫోటో కూడా ఒకటి సంపాదించాను మీరు ఆయనతో 'బుచ్చమ్మ రహస్యం, నాకు తెలుసు ఫోటో కూడా వుంది మీ అమ్మాయిని నాకిచ్చి పెళ్లిచెయ్యకపోతే పేపర్లో వేయిస్తాను' అని అనండి"

"దాంతో లొంగుతాడంటావ్?"

"తప్పకుండా"

"అయితే ఏమిటా రహస్యం"

"మీతో ఇప్పుడు చెప్పడానికి వీల్లేదు మీరు తెలుసునంటేచాలు ఆయన లొంగుతాడు"

రవి ఆలోచించాడు జోగులు మాటల్ని నమ్ముకుంటే తను నెగ్గుతాడా? అని సందేహం కలిగింది అయినా సుజాతకోసం తను ఏమైనా చేయాలి వెంటనే స్నానంచేసి బట్టలు వేసుకొని పాపారాయుడిగారింటికెళ్లాడు

పాపారాయుడుగారు ఆఫీసుగదిలో కూచొని గుమస్తాతో మాట్లాడుతున్నారు రవి సరాసరి ఆయనకెదురుగుండావున్న కుర్చీ దగ్గరకువెళ్ళి కూర్చున్నాడు పాపారాయుడుగారు అతనివేపు చిరాకుగా చూశారు

రవి, "నేను మీతో ఒక ముఖ్య విషయం మాట్లాడడానికి వచ్చాను మీతో ఏకాంతంగా మాట్లాడాలి" గుమస్తా గదిలోంచి వెళ్ళిపోయాడు

పాపారాయుడుగారు "నువు చెప్పే విషయం నాకు తెలుసు . . ."

"మీకు తెలియదు మీకు తెలిసిన విషయమల్లా సుజాతా నేనూ ప్రేమించుకొన్నా, మా వివాహం జరగడానికి వీల్లేదని కాని మీరు అంగీకరించకపోతే నేను చెప్పదల్చుకున్నదేమిటంటే—'బుచ్చమ్మ రహస్యం' నాకు తెలుసు ఫోటో కూడా సంపాదించాను వెంటనే పేపర్లో ఫోటోతోసహా వేయిస్తాను

"ఆ!" అని నిర్ఘాంతపోయారు పాపారాయుడుగారు ఆయన వేటాడినప్పుడు పులిని, తుపాకితో కొట్టి, అది చచ్చిందనుకొని దగ్గరకువెళ్తే, అది పడుకొనివున్నదల్లా హఠాత్తుగాలేచి మీదపడినా, పాపారాయుడుగారు అంత ఆశ్చర్యపోయివుండరు "నీకెలా తెలుసు?" అన్నారు మెల్లిగా.

తండ్రి:(ఒక పెద్ద ఆఫీసరును చూపించి కొడుకుతో), ఏరా! నీవు అంతవాడివి కావాలి మరి.

కొడుకు- మరినన్ను పెద్దగానీ, నేనూ అంతవాడి నవుతా.

బి. జయరాం (తెనాలి)

"నేను అదృష్టవశాత్తూ ఈ రహస్యం కనుక్కొన్నాను వెంటనే మీరు మీ అభిప్రాయమేమిటో తెలియచెయ్యండి" అన్నాడు రవి గర్వంగా

పాపారాయుడుగారిమీద రవి ప్రయోగించిన అస్త్రం, రవి ఆశించినదానికన్నా ఎక్కువగా పనిచేసింది ఆయన పది నిముషాలు ఏమీ మాట్లాడలేదు తరువాత, "నీకేమాత్రం ఆస్తివుంది?" అని అడిగారు

"పది లక్షలదాకా వుంటుందనుకొంటాను పూర్తి వివరాలు మా నాన్నను కనుక్కొని చెబుతాను"

"సరే సుజాతను నీ కివ్వడానికి నాకేమీ అభ్యంతరంలేదు ఈ రహస్యం ఎవరికీ తెలియనివ్వనని వాగ్దానమిస్తావా" అన్నారు ప్రాధేయపడుతూ పాపారాయుడుగారు

"తప్పకుండా!" అన్నాడు రవి పట్టలేని ఆనందంతో అంతతో వూరుకోకుండా వెంటనే మేడమీదకివెళ్ళి "సుజాతా, మన వివాహానికి మీ నాన్నగారు ఒప్పుకున్నారు" అని సుజాతతో చెప్పేశాడు సుజాత కూడా ఆనందంతో పొంగిపోయింది

ఇంతలో పాపారాయుడుగారు "రవీ" అని పిల్చి, రవి రాగానే "చూడు సుజాతతో కూడా ఈ విషయం చెప్పవద్దు"అని హెచ్చరించి, "మీ నాన్నగారిని పిలిపిస్తే, నేను ఆయనతో మాట్లాడతాను" అని అన్నారు.

రవి తండ్రికి కబురు పంపడానికి వెంటనే రూముకువెళ్లాడు మిత్రబృందం ఈ సంతోషవార్త వినగానే రవిని కావలించుకొని, కుర్చీలో కూచోబెట్టి కుర్చీని తమ భుజాలమీదమోస్తూ, రూముచుట్టూ వూరేగించారు రవి బాగా గోలపెట్టాక కుర్చీ క్రిందదించారు

మిత్రబృందానికి రవి ఆనాడు మంచి డిన్నరు పార్టీ ఏర్పాటు చేశాడు సినిమా, పేకాటా మొదలైన కార్యక్రమాలు వరసగా జరిగిపోయాయి. రాత్రి అంతా ఇళ్లకువెళ్ళిపోయారు జోగులు రవి పక్క వేస్తూండగా రవి, "జోగులూ, నువ్వు చేసిన ఉపకారంమర్చిపోలేను" అన్నాడు

"మీరు సుఖంగా వుండడమే నాకు కావాలి"

"జోగులూ! 'బుచ్చమ్మ రహస్యం' అంటే ఏమిటి?"

"ఏమీలేదు బాబూ పాపారాయుడుగారు మొదట జమీందారుకాదు నూనూగు మీసాలు ముదరక ముందు నాటకాల్లో ఆడవేషాలు వేసేవారు ఆ సమయంలో ఒకసారి కన్యాశుల్కంలో బుచ్చమ్మ వేసి, నటకులంతా కలిసి ఫోటో తీయించుకున్నారు వేషాల్తో. తరువాత ఆయన్ని పెంపకం చేసుకోడంవల్ల జమిందారయ్యారు తను నాటకాల్లో ఆడవేషాలు వేసిన విషయం ఎవరికైనా తెలుస్తే తన జమీందారీ గౌరవానికి భంగం అని ఆయన వుద్దేశం అందుకని అప్పటివేషం రహస్యం తెలిసిన వాళ్లంటే, ఆయనకు అమితభయం ఈ వూళ్ళో ఎవరికీ ఈ సంగతి తెలియదు"

"నీకెలా తెలిసింది?"

"ఆ నాటకంలోనే వెంకట్రామయ్యగారనే ఆయన గిరీశం పాత్ర వేశారు ఆయన రిటైరై రెండేళ్ల క్రితం ఈ వూరొచ్చారు ఆయన రాగానే పాపారాయుడుగారు ఆయన్ని కలుసుకొని, ఈ విషయం ఈ వూర్లో ఎవరితో అనొద్దని ప్రమాణం చేయించుకున్నారట ఆయన దగ్గర రామయ్యని, చిన్నప్పటినుంచీ పని చేస్తున్న నౌకరున్నాడు. వాడు నాకు దూరపు బంధువు వాణ్ణి మంచి చేసుకుని ఈ విషయం లాగాను వాడికీ విషయమంతా తెలుసు నిన్న మీ దగ్గర్నుంచి పట్టికెళ్ళిన అయిదు రూపాయలూ వాడికిచ్చి, వెంకట్రామయ్యగారింట్లో పాత ఫోటోలన్నీ వెతికించి, మనకు కావలసింది తీయించాను"

"ముందే ఈ విషయం నాకెందుకు చెప్పలేదూ?"

"ముందే చెప్తే, దీనిలో ఇంత శక్తివుందని మీరు నమ్మరు పాపారాయుడు దీనికి లొంగుతాడా? అని సందేహిస్తారు అందుకని నేను చెప్పలేదు"

"జోగులూ! నీ తెలివి అద్భుతం నువ్వు జీనియస్‌వి నువ్వు చెప్పినట్టు రేపటినుంచి మీసం పెంచేస్తాను ఏమంటావు?"

"చిత్తం మీసంవుంటే మీకు అందంబాబూ."

"రైట్"

రవి తను తీయదల్చుకున్న మొదటి పిక్చరుకి "బుచ్చమ్మ రహస్యం" అని పేరు పెట్టాలని నిశ్చయించి పక్కమీద పడుకొని నిద్రపోయాడు ★